


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 25 సెప్టెంబర్ 2022 ఆదివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 223



6

ఆ మహనీయుడి పేరిట [illegible]

## కుక్కలే మొరుగుతున్నాయ్!

- నటరత్న నందమూరి బాలకృష్ణ



6

జగన్ లాంటి తుగ్లక్ సీఎంను

## గతంలో ఎన్నడూ చూడలేదు!

- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కావలి ప్రతిభా భారతి



7

[illegible]

## శ్వేతపత్రం విడుదల చేయండి

మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



8

జగన్ జమానాలో పల్లెలు [illegible]

## [illegible] వెనుకబడినవర్గాలా?

- [illegible]



# గుడివాడ గడ్డపై

# తొడగొట్టిన తల్లులు!

- పెయిడ్ ఆర్టిస్టులన్న కొడాలికి చుక్కలు
- వైసీపీ గూండాల కవ్వింపు చర్యలు
- ఏ మాత్రం వెన్నుచూపని రాజధాని రైతులు
- అడుగడుగునా నిర్బంధాలు... అడ్డంకులు
- వందలాది పోలీసులతో యుద్ధవాతావరణం
- ఉద్రిక్తతల నడుమ మహాపాదయాత్ర ముందుకు



4

ఇంకెంతమంది అధికారులను


## జైలుకు పంపుతావు జగన్‌రెడ్డీ?

- ఆయన ట్రాప్ లో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు
- గీత దాటిన అధికారులారా... జీవితాంతం బాధపడతారు!
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

6



# మహాపురుషుడి మైలురాళ్లు



## ఎంసెట్ విధానం

అప్పటి వరకు సంపన్నులకే
అందుబాటులో ఉన్న మెడికల్,
ఇంజనీరింగ్ విద్యకు
కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రవేశపెట్టి
సామాన్యులకు అందుబాటులోకి
తీసుకొచ్చిన పేదల పెన్నిధి
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్థన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ


### ఐఐఐటి...

రాష్ట్రంలో సాంకేతిక విద్యాభివృద్ధి
కోసం 1998లో ఐఐఐటి ని
స్థాపింప చేశారు మన చంద్రన్న

- టి.డి. జనార్థన్






అజ్ఞానాంధకారంలో
ప్రజలను ఉంచడం,
తెలివితేటలతో సమాజాన్ని
మోసం చేయడం
అధికారానికి ఆదర్శం కాదు.
#100YearsOfNTR #NTRLivesOn


పాదయాత్ర హామీ
ఏమైంది జగన్ మోసపు రెడ్డి?
తేది : 10-11-2017
స్థలం : కడప జిల్లా, యెర్రగుంట్ల
హామీ : రైతులు తక్కువకు అమ్మాల్సి వస్తే ప్రభుత్వమే కొనుగోలు
99
95% హామీల అమలు అంటే ఇదేనా?
పంట నూర్పిడికి ముందే
గిట్టుబాటు ధర
నేడు రైతులకు గిట్టుబాటు ధర
లభించక పంటను
తగలబెడుతున్నా
మూడున్నరేళ్లలో ఒక్కరిని
కూడా ఆదుకోలేదు
మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# గుడివాడ గడ్డపై తొడగొట్టిన తల్లులు

• పెయిడ్ ఆర్టిస్టులన్న కొడాలికి చుక్కలు • వైసిపి గూండాల కవ్వింపు చర్యలు • ఏ మాత్రం వెన్నుచూపని రాజధాని రైతులు

• అడుగడుగునా నిర్బంధాలు... అడ్డంకులు • మహోద్యమంలా సాగిన మహాపాదయాత్ర



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

మహోద్యమంలా సాగుతున్న అమరావతి రైతుల మహా పాదయాత్రను భగ్నం చేసేందుకు మాజీమంత్రి కొడాలి నాని వైసిపి రౌడీమూకలతో కుట్రపన్నారు. మహాపాదయాత్ర 13వరోజు గుడివాడలో అశేషజన నీరాజనాల నడుమ ప్రారంభంకాగా, ఉదయం నుంచే కొడాలి గ్యాంగ్ అమరావతి రైతులపై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ఇప్పటికే తమను పెయిడ్ ఆర్టిస్టులన్న కొడాలితో తాడోపేడో తేల్చుకోవాలని చూస్తున్న అమరావతి మహిళలు కొడాలి గ్యాంగ్‌కు చుక్కలు చూపించారు. వచ్చాం... వచ్చాం... గుడివాడ వచ్చాం... ఏంచేస్తావో చేసుకో అంటూ గుడివాడ వైసిపి కార్యాలయం సాక్షిగా మహిళలు తొడగొట్టి సవాల్ చేయడంతో గడ్డంగ్యాంగ్ తోకముడిచి పారిపోయింది. గుడివాడలో రైతుల పాదయాత్రపై పోలీసుల అడుగడుగునా ఆంక్షలు విధించారు. కంకిపాడు మండలం దావులూరు టోల్ గేట్ వద్ద తనిఖీలు నిర్వహించి ఐడీ కార్డులు ఉన్న రైతులనే పాదయాత్రలో అనుమతిస్తామని మెలికపెట్టారు. ఐడీ కార్డులు లేవనేసాకుతో 20మంది రైతులను కంకిపాడు పోలీసుస్టేషన్‌కు తరలించి పాదయాత్ర చేస్తున్న వారి సహచరులను మానసికంగా దెబ్బకొట్టే ప్రయత్నం చేశారు. ఐడీ కార్డుల పంపిణీ ప్రక్రియ ఇప్పటివరకు పోలీసులు పూర్తిచేయకుండా తమను అడ్డుకోవడంపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే పోలీసుల నిర్బంధాలను లెక్కచేయకుండా అమరావతి రైతులు ముందుకుసాగారు. పాదయాత్రను భగ్నం చేసేందుకు గడ్డం గ్యాంగ్ చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. రైతుల పాదయాత్రకు సంఘీభావం తెలిపిన టిడిపి నేతలను సైతం ఎక్కడికక్కడ పోలీసులు అదుపులోకి తీసుకుని నిర్బంధించారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి రైతుల పాదయాత్రకు వెళ్లేవారికి పోలీసులు నోటీసులు జారీచేశారు. నరసరావుపేట నియోజకవర్గంలో పలువురికి నోటీసులు ఇచ్చారు. పల్నాడు జిల్లాలోని టీడీపీ నాయకులకు ముందస్తు నోటీసులు ఇచ్చి గృహనిర్బంధం చేశారు. పాదయాత్రకు వెళ్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేశారు.

## పోలీసుల కళ్లుగప్పి బైక్ పై వచ్చిన చింతమనేని

మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు నోటీసులు ఇచ్చి ఆయనను ఇంటివద్దే నిర్బంధించే ప్రయత్నం చేశారు. అయితే ఆయన మారువేషంతో పోలీసుల కళ్లుగప్పి బైక్‌పై అమరావతి రైతుల పాదయాత్ర ప్రదేశానికి చేరుకున్నారు. కంకిపాడు టోల్‌గేట్ దగ్గర కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ గద్దె అనురాధను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులతో గద్దె అనురాధ వాగ్వాదానికి దిగారు. పోలీసులు ససేమిరా అనడంతో ఉద్రిక్తత నెలకొంది. మాజీ ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, చింతమనేని ప్రభాకర్, మాజీ ఎంపి మాగంటి బాబు పోలీసుల కళ్లుగప్పి అమరావతి రైతుల పాదయాత్ర వద్దకు చేరుకున్నారు. రెబల్ స్టార్స్‌గా పేరొందిన నేతలు పాదయాత్ర వద్దకు చేరుకోగా, అప్పటికే సంఘీభావం తెలిపేందుకు వచ్చిన మద్దతుదారులు, అమరావతి రైతుల్లో ఉత్సాహం ఉరకలేసింది. వైసిపి నేతల కుట్రలను ఛేదిస్తూ వచ్చిన మహిళా మతల్లులు కొడాలి గ్యాంగ్ చర్యలపై ఆగ్రహోదగ్రులవుతూ వచ్చాం.. వచ్చాం... గుడివాడ వచ్చామంటూ నినాదాలు చేస్తూ తమవద్ద కండువాలను గాలిలోకి తిప్పుతూ సవాల్ విసిరారు. కొందరు మహిళలు గెడ్డీ గ్యాంగ్‌కు దీటుగా బదులిస్తూ తొడగొట్టి మరీ సవాల్ చేశారు.

## కావాలనే పోలీసులతో యుద్ధవాతావరణం

రైతుల పాదయాత్రకు వస్తున్న స్పందనతో ప్రభుత్వం కావాలనే యాత్రను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని అమరావతి పరిరక్షణ సమితి ఆరోపించింది. వందలాదిమంది పోలీసులతో గుడివాడలో యుద్ధవాతావరణాన్ని తలపించడంపై అమరావతి జెఎసి నేతలు మండిపడ్డారు. జెఎసి నేతలు శివారెడ్డి, తిరుపతిరావు మాట్లాడుతూ...యాత్రకు ఎంతమందైనా మద్దతు తెలపవచ్చని హైకోర్టు చెప్పింది... హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని అన్నారు. కోర్టు నిబంధనలు ఉల్లంఘించే పోలీసులపై న్యాయస్థానాన్నే ఆశ్రయిస్తామని తెలిపారు. నాయకుల మెప్పు కోసం పోలీసులు ఉద్యోగాలని బలి చేసుకోవద్దని హితవు పలికారు. గుడ్లవల్లేరు వద్ద టియర్ గ్యాస్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ దళాల మోహరింపుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 12 రోజులుగా లేని ఈ తరహా చర్యలు ఇప్పుడెందుకని నిలదీశారు. వైసిపి నేతలు, పోలీసులు కవ్వింపు చర్యలకుపాల్పడుతున్నారనిఆగ్రహం వ్యక్తంచేశారు.

## ఎన్ని అడ్డంకులు సృష్టించినా అపూర్వంగా సాగుతోంది!

అమరావతి పరిరక్షణ సమితి కన్వీనర్ ఎ.శివారెడ్డి మాట్లాడుతూ... పోలీసులు, వైసిపి నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మహా పాదయాత్ర అపూర్వంగా సాగింది, రైతుల పాదయాత్రను శవయాత్ర అనడం బాధాకరం..వాళ్లకు శవాలు కనిపిస్తున్నట్లు ఉన్నాయి.. ఇలాంటి వ్యాఖ్యలను మానుకోవాలని అన్నారు. కో కన్వీనర్ గద్దె తిరుపతిరావు మాట్లాడుతూ... మాట్లాడుతూ... 3 రాజధానులను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు, పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణే దీనికి నిదర్శనమని అన్నారు. ఎంపీలకు మంచినీరు కూడా ఇవ్వలేని వారు 3 రాజధానులు అంటున్నారని ఎద్దేవాచేశారు. పాదయాత్రపై అసభ్యంగా మాట్లాడుతున్నవారు నేడు గుడివాడలో లభించిన స్పందన చూసి సిగ్గుపడాలని అన్నారు.

## 14వరోజు అమరావతి మహాపాదయాత్ర సాగేదిలా!

అమరావతి మహా పాదయాత్ర 14వరోజు రూట్ మ్యాప్ ఇలా ఉంది. ఆదివారం ఉదయం 08:30 గంటలకు గుడివాడ నాగవరప్పాడులోని వి.కన్వెన్షన్ సెంటర్ నుంచి యాత్ర ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి తుమ్మలపల్లి చేరుకుని భోజన విరామం తీసుకుంటారు. అక్కడినుంచి దెందులూరు నియోజకవర్గంలోని కొనికిలో పాదయాత్ర ప్రవేశిస్తుంది. 14వ రోజు 15కిలో మీటర్ల మేర పాదయాత్ర సాగనుంది.



# మహోద్యమంలా...
# మహాపాదయాత్ర





















# జగన్‌రెడ్డి వల్ల పోలీస్ వ్యవస్థకూ చెడ్డ పేరు

- తప్పుడు కేసులు పెడుతున్నవారిపై డీజీపీ చర్యలు తీసుకోవాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి: జగన్‌రెడ్డి వల్ల పోలీస్ వ్యవస్థకు కూడా చెడ్డ పేరు వస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఏపీలో సీఐడీ అధికారులు కొత్త చట్టాలు, కొత్త రాజ్యాంగం ఏమైనా అనుసరిస్తున్నారా? అని ఆయన శని వారం ట్విటర్ వేదికగా ప్రశ్నించారు. ఎన్ని సార్లు న్యాయస్థానాల నుంచి చీవాట్లు, మొట్టికాయలు పడ్డా వారి పంథా మారడంలేదన్నారు.

ఒక అధికారి ఎవరో అవినీతికి పాల్పడుతున్నారు అని వార్తలువస్తే, దాన్ని షేర్ చేసిన పాపానికి 73ఏళ్ల జర్నలిస్టును అక్రమంగా అరెస్ట్ చేసిన విధానంతో సమాజం నివ్వెరపోయిందని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణ వచ్చిన అధికారుల గురించి విచారించకుండా, వార్తలు రాసే జర్నలిస్టులకు సంకెళ్ళు విధిస్తారా అని ప్రశ్నించారు. చట్ట ప్రకారం విధులు నిర్వర్తించకుండా జగన్‌రెడ్డి చెప్పిన ప్రతి దానికీ తల ఆడించి పనిచేసే అధికారులు భవిష్యత్‌లో ఖచ్చితంగా ఇబ్బంది పడతారని హెచ్చరించారు. పదే పదే అధికారులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నప్పటికీ డీజీపీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లుతుందని హెచ్చరించారు. తక్షణమే డీజీపీ సీఐడీని ప్రక్షాళన చేసే దిశగా దిద్దుబాటు చర్యలు చేపట్టాలని హితవుపలికారు. నిబంధనలు పాటించకుండా, తప్పుడు కేసులు పెట్టి, అక్రమ అరెస్టులు చేస్తూ, కోర్టు నుంచి షోకాజ్ నోటీస్ అందుకోవడానికి కారకులైన అధికారులపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు సూచించారు.

### జగన్ లాంటి తుగ్లక్ సిఎంను

# గతంలో ఎన్నడూ చూడలేదు!

**టీడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కావలి ప్రతిభా భారతి**



అమరావతి: ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడిన అన్న నందమూరి తారక రామారావును జగన్మోహన్ రెడ్డి తీవ్రంగా అవమానపర్చారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి అన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీకి పేరుమార్పు దంపై ఆమె స్పందిస్తూ ఒక వీడియో విడుదల చేశారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అన్న నందమూరి తారక రామారావు 1986లో ఏపీ హెల్త్ యూనివర్శిటీని స్థాపించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక ఈ యూనివర్శిటీని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీగా మార్చారు. వారి కృషి వల్ల ఆ యూనివర్శిటీ ఎంతో అభివృద్ధి చెందింది. ఎన్టీఆర్ కఠోర శ్రమ, పట్టుదలతో ఏర్పాటుచేసిన యూనివర్శిటీ ఇది. వైసీపీ నాయకులెవరూ ఈ యూనివర్శిటీ కోసం పాటుపడలేదు. వారికి సంబంధమే లేదు. జగన్, తన తండ్రి రాజశేఖరరెడ్డి ఈ యూనివర్శిటీని స్థాపించలేదు. ఎన్టీ రామారావు పేరును మార్చి జగన్ తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును ఎలా పెట్టుకుంటారు? పేరు మారుస్తూ జీవో పాస్ చేయడం హేయమైన చర్య. జగన్ లాంటి తుగ్లక్ పాలకులను గతంలో ఎవరూ, ఎన్నడూ చూసివుండరు. మహనీయుడి పేరు తొలగించి మరో కరి పేరు పెట్టడమా? ఇటువంటి పనులు ఏ ముఖ్య మంత్రి చేయరు. హెల్త్ యూనివర్శిటీ పేరుమార్చడం ప్రపంచంలో తెలుగు మాట్లాడే వారందరినీ అవమానపరచడమే. ఎన్టీఆర్ అభిమానులందరూ బాధపడుతున్నారు. ఈ రోజును బ్లాక్ డేగా గుర్తించాలి. మేమంతా నిరసన తెలియజేస్తున్నాం. జగన్ చాలా హీనమైన పనికి పాల్పడ్డారు. జగన్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసు కోవాలి. హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పు బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రతిభాభారతి పేర్కొన్నారు.



ఆ మహనీయుడి పెట్టిన భిక్షతో ఎదిగిన

## కుక్కలే మొరుగుతున్నాయ్!

-నటరత్న నందమూరి బాలకృష్ణ

అమరావతి: మార్చెయ్యటానికీ తీసెయ్యటానికి ఎన్టీఆర్ అన్నది పేరుకాదు.. ఓ సంస్కృతి.. ఓ నాగరికత.. తెలుగుజాతి వెన్నెముక.. అని హిందూపురం శాసనసభ్యుడు, నటరత్న నందమూరి బాలకృష్ణ అన్నారు. విదేశాల్లో సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న బాలయ్య.. రాష్ట్రంలో హెల్త్ యూనివర్సిటీ పేరుమార్పుపై జరుగుతున్న రగడపై ట్విట్టర్‌లో స్పందించారు. తండ్రి గద్దెనెక్కి ఎయిర్ పోర్ట్ పేరు మార్చారు..కొడుకు గద్దెనెక్కి యూనివర్సిటీ పేరు మారుస్తున్నారు.. మిమ్మల్ని మార్చటానికి ప్రజలున్నారు.. పంచభూతాలున్నాయ్ తస్మాత్ జాగ్రత్త అని ఘాటువ్యాఖ్యలు చేశారు. అల్లుడు ఆ మహనీయుడు పెట్టిన భిక్షతో బతుకుతున్న నేతలున్నారు.. పీతలున్నారు...ఆ విశ్వాసంలేని కుక్కలే మొరుగుతున్నాయ్... ఈ నకాలమందు తలవంచుకు బతికే సిగ్గులేని బతుకులు అంటూ తీవ్రంగా విరుచుకుపడ్డారు.

### ఇంకెంతమంది అధికారులను

## జైలుకు పంపుతావు జగన్‌రెడ్డి?

- ఆయన ట్రాప్‌లో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు
- గీత దాటిన అధికారులారా... జీవితాంతం బాధపడతారు!
- టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

అమరావతి: తండ్రి అధికారంలో ఉన్నప్పుడు ఐఏఎస్ అధికారులను జైలుకు తీసుకెళ్లాడు. తన హయాంలో ఐపీఎస్ లతో పాటు ఐఏఎస్ లతో సహా పలువురు పోలీస్ అధికారులను జగన్‌రెడ్డి జైలు పాలు చెయ్యబోతున్నాడని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. కొంతమంది అధికారులు తాత్కాలిక ప్రయోజనాల కోసం జగన్‌రెడ్డి ట్రాప్‌లో పడి కెరియర్‌ని నాశనం చేసుకుంటున్నారు. 41ఏ నోటీసులు ఇవ్వకుండా జర్నలిస్ట్ అంకబాబుగారిని ఎందుకు అరెస్ట్ చేశారంటూ సీఐడీ అధికారులపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పదే పదే కోర్టు మొట్టికాయలు వేస్తున్నా అధికారులు తీరు మారడం లేదు. గీత దాటి ప్రవర్తిస్తున్న వారంతా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడంతో పాటు ఎందుకు తప్పు చేశామా అని జీవితాంతం బాధపడటం ఖాయమని లోకేష్ తెలిపారు.

# భవననిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### లేబర్ కమిషనర్ కు టిఎన్ టియుసి వినతిపత్రం

**నెల్లూరు:** రాష్ట్రంలోని భవననిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నెల్లూరుజిల్లా టి.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో లేబర్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గుమ్మడి పూడి కల్యాణ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు ఈ మూడు సంవత్సరాల కాలంలో మరింత రెట్టింపయ్యాయని అన్నారు. ఇసుక లేక, పని లేక, ఉపాధి లేక మనరాష్ట్రంలోని కార్మికు లు వలసలు వెళ్ళిపోతున్నారని తెలిపారు. అనేకమంది భవననిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు ఉన్నాయని అన్నారు. భవననిర్మాణ కార్మికు లను ఆదుకోవడానికి నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు. గతప్రభుత్వంలో సంక్షేమబోర్డుద్వారా భవన నిర్మాణ కార్మికులకు అనేక రకాల పథకాలు ఉండేవని, కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. రాష్ట్రప్రభుత్వం సంక్షేమబోర్డు నుంచి వచ్చేటటువంటి పథకాలను నిలిపివేస్తూ 1214 నెంబరు సర్క్యులర్ ద్వారా ఆదేశాలిచ్చిందని, ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇది కార్మికులను



మోసం చేయటమేనని, సంక్షేమబోర్డులో నుంచి వచ్చే పథకాలను నిలిపివేసే అధికారం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. అలాగే సంక్షేమబోర్డులో ఉన్న మిగులు నిధులను కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాల్సి ఉందని, ఈ రాష్ట్ర ప్రభుత్వం తన సొంత అవసరాల కోసం ఉన్న డబ్బులను మొత్తం తీసుకొని వాడుకుంటోందన్నారు. రాష్ట్రంలో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమంకోసం ఏర్పాటుచేసిన సంక్షేమబోర్డును కొనసాగించాలని, సర్క్యులర్ 1214ను రద్దుచేసి సంక్షేమ బోర్డునుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిధులను వెంటనే బోర్డుకు జమ చేయాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ టియుసి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి గుమ్మడిపూడి కల్యాణ కుమార్, నగర ఉపాధ్యక్షులు కంచిరాధాకృష్ణ, శరత్, లక్ష్మీ ప్రసాద్, రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పునకు

# నిరసనగా టిడిపి ఆధ్వర్యంలో ర్యాలీ




శింగనమల: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్పునకు నిరసనగా రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో నార్పల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ప్రధాన రహదారి దుగుమర్రి రోడ్డు సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి పిట్ట రంగారెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యానిర్వా హక కార్యదర్శి వెంకటేశ్వరనాయుడు, కన్వీనర్ ఏర్రినాగప్ప, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జాఫర్ వలి, మాజీ ఎంపిటిసి రాఘవ నాయుడు, ప్రతాప్ చౌదరి, తెలుగు యువత కార్యదర్శి చంద్రబాబు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మీ నాయుడు, టీడీపీ నాయకులు సాంబశివరెడ్డి, రాజగోడ్, జిల్లా తెలుగు రైతు కార్యదర్శి వెంకట నారాయణరెడ్డి, సర్పంచ్‌లు వెంకట నారాయణమ్మ, యర్రగొర్ల నాగన్న,బొగ్గు నాగార్జున, ఎంపీటీసీ బయప రెడ్డి, టీడీపీ నాయకులు నాగార్జున, క్లస్టర్ ఇంచార్జ్‌లు లక్ష్మీనారాయణ, కుల్లాయప్ప, టీసీ సెల్ సెక్రెటరీ ధనుంజయ, టీసీ సెల్ సెక్రటరీ దాటమయ్య, తెలుగు రైతు కార్యదర్శి రాజగోపాల్, బిసి సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దాసరి రామ్మోహన్,ఐ టీడీపీ రబ్బ గుండు అశోక్, తెలుగు యువత కార్యదర్శి రాధకృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వడ్డే మహేష్, మాజీ ఎంపీటీసీ వేణు,పప్పూరు సత్తి, గుత్త నాయుడు, సుధాకర్, నారాయణ స్వామి, రాయవరం రమేష్, ఆలం చిన్న, కొండలనాయుడు, సుధాకర్‌రెడ్డి, శివారెడ్డి, సోము శేఖర్, ప్రకాష్, నరేంద్ర, వెంకటపతి, లోకేష్, నడిమింటి రాము,చిలమకూరి జయ,గణేష్,రమణ, గంగాధర్ నాయుడు, యలప నాయుడు, భక్తవత్సల నాయుడు, మెల్లంపూటి రవి,ఆలం శ్రీనా, రాజునాల, యం. సత్తయ్య, యం.చంద్రబాబు, ఆలం ప్రకాష్, వీర నారప్ప, గొర్ల నన్నపయ్య, చిన్ననాయుడు, పెద్ద వీర నారప్ప, యం.లక్ష్మమప్ప, యం.రమణయ్య, యం. నాగేశ్వరావు, దుండగా నాగేష్,శ్రీరాములు, కేశవరెడ్డి, నాగేంద్ర,గోపాల్ రెడ్డి,శివారెడ్డి, బయపరెడ్డి,వెంకట రమణ, ఎస్.రాము, భార్గవ్,వెంకటాంపల్లి తిరుపతి నాయుడు,నారాయణ స్వామి, వి.ఆదినరసింహులు, వేలూరు ప్రకాష్, మీసా లు ఆదేన్న, టి.వి.నాగేష్, హనుమంతరెడ్డి, రామాంజి నేయులు, కుల్లాయప్ప, వెంకటశివ, రమేష్, ప్రసాద్, అంకన్న, రాజేష్, ఆర్ రాజన్న, ఓబిలేసు, దేవేంద్ర, కుళాయిరెడ్డి, వెంకటేష్, శంకర్, శివ, రవి, నాగేంద్ర, గోపాల్, రామ్మోహన్, చక్రవర్తి, నారాయణ స్వామి, ఆర్ రామ్మోహన్, గోవర్ధన్, ఆర్ రమేష్, నాగేష్, రామకృష్ణ, నల్లప్ప, రాముడు, ఆనంద్, ఆదినారాయణ, మాల్రెడ్డి, రామిరెడ్డి, రాయపరెడ్డి, నిలకంఠేశ్వ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శివారెడ్డి, లక్ష్మీ నారాయణ, రమణరెడ్డి, ఈశ్వరయ్య, నాగరాజు, ఆది, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నీ సొంత కుటుంబసభ్యులే ఛీకొడుతున్నారు!

### టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్

**అమరావతి:** జగన్ రెడ్డీ... నువ్వేదైనా కట్టి మీ నాన్న పేరు పెట్టుకుంటే అందరూ ఆహ్వానించే వారు. కానీ స్వర్గీయ నందమూరి తారక రామా రావుగారి పేరు తొలగించి చారిత్రక తప్పు చేశావని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. అందుకే నీ సొంత కుటుంబ సభ్యులు సైతం నీ నిర్ణయాన్ని ఛీ కొడు తున్నారని దుయ్యబట్టారు.




# 21 రాష్ట్రాల్లో 59 ప్రాంతాల్లో సీబీఐ దాడులు

**ముగిసిన ఆపరేషన్ మేఘ్ చక్ర సోదాలు • 50 మందిని అదుపులోకి తీసుకుని విచారణ**




న్యూఢిల్లీ: ఆన్‌లైన్‌లో బాలల లైంగిక వేధింపులకు సంబంధించి 'ఆపరేషన్ మేఘ్ చక్ర' పేరుతో సీబీఐ దేశవ్యాప్తంగా జరిపిన దాడుల్లో నిర్వహించిన సోదాలు ముగిశాయి. 21 రాష్ట్రాల్లో 59 ప్రాంతాల్లో సీబీఐ దాడులు నిర్వహించింది. తెలంగాణలోని హైదరాబాద్,ఏపీలోని కృష్ణా, చిత్తూరు జిల్లాల్లో కూడా తనిఖీలు చేశారు. సింగపూర్‌లోని ఇంటర్‌పోల్ ప్రధాన కార్యాలయంలోని పిల్లలపై నేరాల విభాగం, న్యూజిలాండ్ ఇంటర్ పోల్ ఇచ్చిన సమాచారం ఆధా రంగా సీబీఐ అప్రమత్తమై ఈ సోదాలు చేసింది. క్లౌడ్ బేస్డ్ స్టోరేజ్ టెక్నాలజీద్వారా బాలల పోర్నోగ్రఫీ కంటెంట్‌ను వ్యాప్తి చేస్తున్న నిందితులను, అనుమాని తులను మొత్తం 50 మందిని సీబీఐ అదుపులోకి తీసుకుంది. వారి నుంచి ల్యాప్ ట్యాప్‌లు, మొబైల్ ఫోన్లు, పలు ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు సీబీఐ అధికారులు తెలిపారు. ఐటీ చట్టం ప్రకారం రెండు కేసులు నమోదు చేశారు. పిల్లల లైంగిక వేధింపులకు సంబంధించిన సమాచారం పెద్ద మొత్తంలో లభించినట్లు తెలుస్తోంది. అనుమానితులను సీబీఐ అధికారులు ప్రశ్నిస్తున్నారు. సీబీఐ ఇంటర్ పోల్‌కు నోడల్ ఏజెన్సీగా పని చేస్తున్నందున, ఇంటర్‌పోల్ ఇచ్చిన డేటా, సమాచారం ఆధారంగా దర్యాప్తు చేయడం సులువవుతుంది.

**ఇంటర్‌పోల్ డేటా ఆధారంగా 64 సభ్యదేశాల దర్యాప్తు**

అంతర్జాతీయ బాలల సెక్సువల్ ఎక్స్ ప్లాయిటేషన్ ఇమేజ్, వీడియో డేటాబేస్ ఇంటర్‌పోల్ వద్ద ఉంటుంది. చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ కేసుల్లో ఈ డేటాను ఉపయోగించుకుని 64సభ్య దేశాలు దర్యాప్తుచేస్తాయి. ఈ డేటాబేస్‌లో 2.3 మిలియన్ ఇమేజెస్, వీడియోలు ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా 10,752 మంది నేరగాళ్ళను, 23,500 మంది బాధితులను గుర్తించడానికి ఈ డేటాబేస్ ఉపయోగపడింది. ఆపరేషన్ మేఘ్ చక్ర చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ నిరోధంలో అతి పెద్ద ఆపరేషన్. చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ మెటీరియల్‌ను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసి, వ్యాపింపజేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ జరుగుతోంది. మైనర్లను బ్లాక్‌మెయిల్ చేసే వారిని కూడా సీబీఐ అరెస్టులు చేస్తుంది.

# భారత్‌లో ఇస్లాం రాజ్యస్థాపనే పీఎఫ్ఐ లక్ష్యం

**మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ వెల్లడి**

**పూనేలో 'పాకిస్తాన్ జిందాబాద్' అని నినాదాలు**



ముంబై: దేశవ్యాప్తంగా పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా(పీఎఫ్ఐ)నేతలు, కార్యకర్తల ఇళ్లపై జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) ఇటీవల నిర్వహించిన దాడుల్లో కీలక సమాచారం బయటపడింది. మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్)కు 'ప్లాన్ 2047' అనే పుస్తకం లభించింది. భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్ళు పూర్తయ్యేసరికి దేశంలో ఇస్లామిక్ రాజ్యాన్ని స్థాపించాలని,షరియా చట్టాన్ని అమలు చేయాలని ఈ పుస్తకంలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎన్ఐఏ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) జరిపిన దాడుల్లో పీఎఫ్ఐ నిర్వహిస్తున్న జాతి వ్యతిరేక కార్యకలాపాల గురించి ఎన్ఐఏ తెలుసుకుంది. పీఎఫ్ఐ ప్రధాన బాధ్యులు,నేతలు,కార్యకర్తలు ముస్లిం యువతను రెచ్చగొట్టి, వారిని ఉగ్రవాదులుగా తయారు చేసి లష్కరే తోయిబా, ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐఎస్ఐఎస్) వంటి ఉగ్రవాద సంస్థల్లో చేరే విధంగా ప్రోత్సహిస్తున్నారని బయటపడింది. ఉగ్రవాదులకు నిధుల అందజేత, ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించడం, ఉగ్రవాద శిక్షణ శిబిరాల నిర్వహణ వంటి నేరాలకు పీఎఫ్ఐ పాల్పడుతున్నట్లు వెల్లడైంది. దొరికిన సమాచారం ఆధారంగా ఎన్ఐఏ ఐదు కేసులను నమోదు చేసింది. ఈ కేసులపై దర్యాప్తులో భాగంగా దేశవ్యాప్తంగా పీఎఫ్ఐ నేతల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలను నిర్వహించింది. 15 రాష్ట్రాల్లో 'ఆపరేషన్ ఆక్టోపస్'పేరుతో జరిగిన ఈ సోదాల్లో సుమారు 100 మందిని అరెస్టు చేసింది.

**పూనేలో 'పాకిస్తాన్ జిందాబాద్' నినాదాలు**

పూనేలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట కొందరు ముస్లిం యువకులు 'పాకిస్థాన్ జిందాబాద్' అని నినాదాలు చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన మహారాష్ట్రలో రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో ఈ కేసులో పీఎఫ్ఐకి చెందిన దాదాపు 41మంది కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పీఎఫ్ఐ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ప్రజాస్వామ్యయుతంగా వీధుల్లోకి వస్తామని ముస్లిం ప్రతినిధుల మండలి మాజీ అధ్యక్షుడు జియావుద్దీన్ సిద్ధిఖీ హెచ్చరించారు.ఔరంగాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినందుకు వారిని అరెస్టు చేసినట్లు ఆరోపించారు. అరెస్టు చేసిన యువకులు తమకు తెలుసని, వారంతా అమాయకులని ఆయన చెప్పారు.

## బీజేపీ, ఆర్జేడీ మధ్య తారాస్థాయిలో మాటల యుద్ధం

**సోనియాను కలవనున్న లాలూ, నితీష్ కుమార్**



పాట్నా: జనతాదళ్(యు) అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ బీజేపీకి నమ్మక ద్రోహం చేశారని కేంద్రం హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధ్యక్షుడు లాలూ ప్రసాద్ శనివారం ఘాటుగా స్పందించారు. అమిత్ షాకు పూర్తి గా మతిపోయిందన్నారు. నితీష్ కుమార్‌తో కలిసి లాలూప్రసాద్ యాదవ్ ఆదివారం కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీని ఢిల్లీలో ఆమె నివాసంలో కలిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ చేరుకున్న లాలూ ప్రసాద్ యాదవ్ శనివారం మీడియాతో మాట్లాడారు. అమిత్ షాలో కంగారు మొదలైందని, బీహార్‌లో బీజేపీ భాగస్వామ్యంలో ఉన్న ప్రభుత్వం కూలి పోయిందని, కేంద్రంలో కూడా అలానే జరుగు తుందని లాలూ జోస్యం చెప్పారు. దాంతో ఆయన అక్కడా ఇక్కడా తిరుగుతూ జంగిల్ రాజ్ (ఆటవిక రాజ్యం) అంటూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గుజరాత్‌లో ఉన్నప్పుడు ఆయన ఇవే చేశారా? అని ప్రశ్నించారు. గుజరాత్‌లో ఆయన ఉన్నప్పుడు అక్కడ ఆటవిక రాజ్యం ఉండేదని, ఆయనో పిరికిదని లాలూ ఘాటుగా విమర్శించారు. ఆ విధంగా బీజేపీ, ఆర్జేడీ మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది.

విపక్షాల ఐక్యత కోసం తాము చేయాల్సిన ప్రయత్నమంతా చేస్తామని, సోనియాతో తమ సమావేశం ప్రధాన ఎజెండా కూడా అదేనని లాలూ చెప్పారు. 2024లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోదీని గద్దె దించుతామన్నారు. కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీని పెకలిస్తామని చెప్పారు.

# అంతర్జాతీయం
## INTERNATIONAL NEWS

# హెల్త్ యూనివర్సిటీ పేరుమార్పుతోనే జగన్ రెడ్డి ప్రభుత్వ పతనానికి నాంది!



- టిడిపి ఇలాగే చేస్తే వైఎస్సార్ జ్ఞాపకాలు మిగిలేవా?
- వాషింగ్టన్ డిసిలో ఎన్ఆర్ఐ టిడిపి నిరసన

వాషింగ్టన్ డిసి (యుఎస్ఎ): ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుమార్పు జగన్ ప్రభుత్వ పతనానికి నాంది కాబోతోందని గుంటూరు మిర్చి యార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు అన్నారు. ఆంధ్రుల ఆరాధ్యదైవం, ప్రజా నాయకుడు అన్న ఎన్టీఆర్ పేరును తొలగిస్తూ ఇటీవల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా రాజధాని వాషింగ్టన్ డీ సి మెట్రో ప్రాంతంలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన తెలుగు వారందరూ ముక్తకంఠంతో ఖండిస్తూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి భాను మాగులూరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ జగన్ కు పేర్లు, రంగుల పిచ్చి పరాకాష్ఠకు చేరిందని అన్నారు. పిచ్చి ముదరడంతో ఏది కనిపిస్తే దానికి పార్టీ రంగులు పూయడం లేదా తన పేరో, తన తండ్రి పేరో పెట్టుకోవడం రివాజుగా మార్చిందన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చటం చారిత్రక తప్పిదమని అన్నారు. ఈ నిర్ణయం జగన్ రాజకీయ జీవితానికి ఉరితాడు కాబోతోందని తెలిపారు. వైద్య విద్యకు ప్రత్యేక యూనివర్సిటీ ఉండాలి. వైద్య విద్య ప్రమాణాలు పెంచాలనే ఉన్నతమైన ఆలోచనలతో 36 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ దీన్ని ప్రారంభించారు. కానీ ఎన్టీఆర్ తన పేరు పెట్టుకోలేదు. తర్వాత ఆయన సేవలకు గుర్తుగా పెట్టడం జరిగింది. జగన్ రెడ్డి అనేక ప్రభుత్వ పథకాలకు తన సొంత పేర్లు పెట్టుకున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సుమారు 90 పథకాలకు పేర్లు మార్చి తన తండ్రి పేరు, తన పేరు పెట్టుకొని జబ్బలు చరుచుకుంటున్నారు. ఏదైనా కొన్ని కొత్త ప్రాజెక్టులు నిర్మించి... లేదా ఇంకా గొప్ప పథకాలు రూపొందించి తన తండ్రి పేరు, తన పేరు పెట్టుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఇలా ఉన్న పేర్లు తొలగించి ఏమాత్రం సంబంధంలేని వైఎస్సార్ పేరు పెట్టడం ముమ్మాటికీ సమంజసం కాదని మన్నవ సుబ్బారావు పేర్కొన్నారు.



## వైఎస్సార్ కు కూడా అగౌరవమే!

భాను మాగులూరి మాట్లాడుతూ ఇది దివంగత నేత వైఎస్సార్ కి కూడా గౌరవం తెచ్చిపెట్టే అంశం ఏమాత్రం కాదన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. అధికార మార్పిడితో పాటు పేర్లు కూడా పూర్తిగా మారిపోతాయా? ఇలాగే గతంలో శంషాబాద్ విమానాశ్రయానికి ఎన్టీఆర్ పేరును తొలగించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఇలానే ఆలోచించి ఉంటే వైఎస్సార్ జ్ఞాపకాలు ఏమీ మిగిలేవి కావని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుపుతున్న వేళ తెలుగు వారందరిని అవమానపరిచేవిధంగా జగన్ ప్రభుత్వ నిర్ణయం ఉందని అన్నారు. పేరు మార్చినంత మాత్రాన ఎన్టీఆర్ చరిత్రను, కోట్లాదిమంది ప్రజల హృదయాలలో ఉన్న అభిమానాన్ని చెరిపివేయలేరు. తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచి.... తెలుగువారి శాశ్వత గుండె చప్పుడుగా మిగిలిపోయారని తెలిపారు.

## చరిత్రహీనుడిగా మిగిలిపోతారు!

ప్రజానేత ఎన్టీఆర్ పేరు మార్చిన జగన్ రెడ్డి చరిత్ర హీనుడుగా మిగిలిపోతాడని అని ధూళిపాళ్ల వీరనారాయణ చెప్పారు. కులం, మతం, ప్రాంతాల కతీతంగా అన్న ఎన్టీఆర్ సమాజ సేవ చేశారని, అలాంటి వారి పేరును మార్చటం ఏమాత్రం సమర్థనీయం కాదని అన్నరు.

సామాన్య ప్రజలు కూడా దీన్ని ఏమాత్రం ఒప్పుకోరని, దీనిని ఉపసంహరించుకోకపోతే తెలుగు ప్రజల ఆగ్రహానికి గురవుతారని అన్నారు. అంతేగాక ప్రజా న్యాయస్థానంలో దోషిగా నిలబడి మరోసారి చీవాట్లు తినక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామారావు, పురుషోత్తమరావు, బసవరావు, సిద్దార్థ్, నాగశంకర్, వినీల్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుమార్పుపై

# కువైట్‌లో ఎన్ఆర్ఐ టిడిపి నిరసన



కువైట్ : వైసిపి ప్రభుత్వం ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీకి వైఎస్సార్ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ యన్.ఆర్.ఐ.టిడిపి కువైట్ నాయకులు నిరసన చేపట్టారు. యన్ఆర్ఐ టిడిపి కువైట్ అధ్యక్షులు అక్కిలి నాగేంద్రబాబు అక్కిలి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు షేక్ రహమతుల్లా, ప్రధానకార్యదర్శి మల్లి మరో తు పరివేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌టి ఆర్ హెల్త్ యూనివర్సిటీకి రాజశేఖరరెడ్డికి ఉన్న సం బంధం ఏమిటని ఎన్ఆర్ఐ టిడిపి కువైట్ కమిటీ ప్రశ్నించింది. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. హెల్త్ యూని వర్సిటీ పేరుమార్పు యావత్ తెలుగుజాతిని అవమా నించడమేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో కోఆర్డి నేటర్లు రమేష్ కొల్లవనేని, ముస్తాక్ ఖాన్, రెడ్డెయ్య చౌదరి, హేమంత్ రాయల్, జాయింట్ కోఆర్డినేటర్లు శంకర్ యాదవ్, విజయ్‌కుమార్ పసుపులేటి, వివిధశాఖల కార్యదర్శులు, శ్రీనివాసరాజు చెలిగంట్ల, శివకుమార్‌గౌడ్, మహేష్ గౌడ్ కోడూరు, సన్నపనేని ఈశ్వరయ్య నాయుడు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, మైనారిటీ సీనియర్ నాయకులు సయ్యద్ రహమత్ అలీ, తేజా రామ్, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆరోగ్య వర్సిటీకి
ఎన్టీఆర్ పేరు తొలగింపు
డాక్టర్ వైఎస్సార్ వర్సిటీగా మార్పు
నేడు సభలో బిల్లు
తెలుగుజాతి
ఆత్మగౌరవం పై దాడిని
మూకుమ్మడిగా
ప్రతిఘటిద్దాం రండి!
ఎన్టీఆర్ కు అవమానం..
తెలుగుజాతి ఆత్మగౌరవానికి
అవమానం
హెల్త్ యూనివర్సిటీ
పేరు మార్పు పై
ఇవ్వండి మీ తీర్పు!
+91 92612 92612
జగన్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు
+91 92612 92612
నెంబరుకు మిస్డ్ కాల్
ఇవ్వండి చాలు!!